క్లుప్తంగా

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. బుధవారం బుర్లవారిపాలెం పంచాయతీలోని సాయికాలనీలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినుల తరగతుల వివరాలు, అందిస్తున్న సదుపాయాలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్ బుల్లిబాబు ఉన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మార్టూరు: మండలంలోని కోనంకిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయ పర్చూరు ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటారన్నారు.

16న మెగా వైద్య శిబిరం

చీరాల టౌన్: పట్టణంలోని శ్రీకామాక్షి కేర్ హాస్పిటల్‌లో ఈనెల 16న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్ తెలిపారు. బుధవారం హాస్పిటల్‌లో మాట్లాడుతూ వైద్యులు కాటూరి శ్యామ్‌బాబు, వి.మిధున్‌కుమార్ చౌదరి, పి.చైతన్య చౌదరి పరీక్షలు చేస్తారని, అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని తెలిపారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

బల్లికురవ: రైతు భరోసా పొందని అర్హులు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎస్‌వీపీ కుమారి బుధవారం తెలిపారు. ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా కింద పలు విడతలుగా రూ. 13,500 చెల్లిస్తుందని ఇప్పటికీ ఈ పథకం ద్వారా లబ్ధి పొందని రైతులకు మరో అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు.

అవగాహన సదస్సు నేడు

అద్దంకి రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై గురువారం ఉదయం 11 గంటలకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు బుధవారం తెలిపారు.

పచ్చి రొట్టతో భూసారం పెంపు

చినగంజాం: నవధాన్యాల పచ్చిరొట్ట ఎరువుతో భూమి సారాన్ని పెంచుకోవచ్చని పర్చూరు డివిజన్ ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ సీహెచ్ అప్పారావు అన్నారు. బుధవారం నూతలపాడు రైతు భరోసా కేంద్రం పరిధిలోని పచ్చిరొట్ట పైరు పరిశీలించారు. వ్యవసాయ సిబ్బంది, ఐసీఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

సయ్యద్ మౌలాలికి సన్మానం

అద్దంకి రూరల్: ఆచార్య నాగార్జున యూనివర్శిటీ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న అద్దంకికి చెందిన వ్యాపార వేత్త సయ్యద్ మౌలాలిని బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఐక్యవేదిక సభ్యులు ఘనంగా సన్మానించారు. ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు, జ్యోతి శ్రీమన్నారాయణ, చెన్నుపల్లి నాగేశ్వరరావు, అంకం నాగరాజు, సయ్యద్ హుస్సేన్, పెద్దినేని సురేంద్ర, కొమ్మలపాటి బుజ్జి పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

బల్లికురవ: వినాయక చవితి వేడుకలు, విగ్రహాల ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని ఎస్సై వి. వేమన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లౌడ్‌స్పీకర్లు, గులాములు, మందుగుండు సామగ్రి పేల్చటం నిషేధం అన్నారు.

యద్దనపూడి: వినాయక చవితి మండపాలకు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని మార్టూరు సీఐ టి. ఫిరోజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీ సభ్యుల వివరాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమగ్రంగా ఇవ్వాలన్నారు.

మేదరమెట్ల: ఇరుగు పొరుగు వారికి ఇబ్బందులు కలగకుండా ఊరేగింపు చేసుకోవాలని మేదరమెట్ల, కొరిశపాడు ఎస్‌ఐలు పి.నాగశివారెడ్డి, జీవీ చౌదరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సెయింట్ ఆన్స్‌కు జాతీయ గుర్తింపు

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామ్మకృష్ణ రావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఐఐఆర్ ఎఫ్ 2023 ప్రకారం దేశంలో వంద సంస్థల్లో 93వ సంస్థగా నిలిచిందన్నారు. ఈ నెల 18న న్యూఢిల్లీలోని చాణక్యపురిలో జరగబోయే ఐఐఆర్ ఎఫ్ 2023 వేడుకల్లో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. వేణుగోపాలరావు అవార్డు అందుకోబోతున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ పింఛన్లు


మాట్లాడుతున్న కృష్ణ చైతన్య


జె.పంగులూరు: కొత్త పింఛన్లు పంపిణీ చేస్తున్న కృష్ణ చైతన్య

అద్దంకి: కులమత వర్గ పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నట్లు రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. అర్హతే ప్రాతిపదికగా ప్రతి ప్రభుత్వ పథకాన్ని వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అందిస్తున్నామని చెప్పారు. 105 కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. మునిసిపాల్ కమిషనర్ శ్రీనివాసులు, చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్లు దేశు పద్మేశ్, కె. అనంతలక్ష్మి, పి. నరేంద్ర, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, స్థానిక నాయకులు, మునిసిపల్ అధికారులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

జె.పంగులూరు: అర్హతనే ప్రామాణికంగా అందరికీ లబ్ధి చేకూరిందని వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో రెండో విడత నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండలంలోని 21 గ్రామాలకు గాను 287 మందికి మంజూరు అయినట్లు తెలిపారు. ఎంపీపీ తేళ్ళ నాగమ్మ, జెడ్పీటీసీ రాయిణి ప్రమీల, యర్రం శ్రీనివాసరెడ్డి, రాయిణి వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

యద్దనపూడి: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అన్నారు. బుధవారం జాగర్లమూడిలో12 మందికి పింఛన్లు ఇచ్చారు. సర్పంచ్ ఎమ్మెలమ్మ, పంచాయతీ కార్యదర్శి శరత్ పాల్గొన్నారు.

మార్టూరు: నూతనంగా మంజూరైన 345 పెన్షన్లను మండలంలోని పంపిణీ చేశారు. సర్పంచ్ భూక్యా సునీతా బాయి, జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, పాల్గొన్నారు.

చినగంజాం: పెన్షన్ నగదును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ కె. స్వరూపరాణి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి అన్నారు. కొత్తపాలెం, కడవకుదురులో పంపిణీ చేశారు. కార్యదర్శి బాబురావు, సుబ్బారెడ్డి, రమేష్, జీవీ రామకృష్ణారెడ్డి, తోటకూర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం మండలంలోని సజ్జాపురం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయంలో నూతన పింఛన్లు అందజేశారు. మండల పార్టీ కన్వీనర్, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


నూతన పింఛన్లు అందజేస్తున్న కృష్ణచైతన్య


చినగంజాం: పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్


మార్టూరులో సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న లబ్ధిదారులు

107 మందికి పట్టాల పంపిణీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి

వేటపాలెం: అర్హులైన పేదలందరికీ నివేశన స్థలంతో పక్కా గృహం మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. దేశాయిపేట శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో 107 మందికి పట్టాలు బుధవారం పంపిణీ చేశారు. ఆర్‌డీఓ సరోజిని మాట్లాడుతూ ప్రస్తుతం పట్టాలు అందిస్తున్న లేఅవుట్ వివాదంలో ఉండటంతో వాటిని పరిష్కరించి పట్టాలు అందిస్తున్నారని తెలిపారు. ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్‌లు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, చీరాల ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ చల్లా జనార్ధన్, బొడ్డు సుబ్బారావు, దంతం హనుమంతరావు, కర్ణ ప్రసాద్, బట్టా శ్రీను, పృథ్వీ చంద్రమోహన్, సాదు రాఘవ, తహసీల్దార్ అశోక్‌వర్ధన్, ఎంపీడీఓ రూతమ్మ, అందె కృష్ణ, జిడుగు మస్తాన్, విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో మెరుగైన సేవలు

గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ప్రజలకు చేరువగా సేవలు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. దేశాయి పేట పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన సచివాలయం -2, 4, రైతు భరోసా కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే కరణంతో పాటు నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ బుధవారం ప్రారంభించారు. అనంతరం సచివాలయాల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, కావూరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, రొండా భరత్ రెడ్డి, ఆవుల ఆశోక్, బొడ్డు సుబ్బారావు, దంతం హనుమంతరావు, తహసీల్దార్ అశోక్‌వర్ధన్, ఎంపీడీఓ రూతమ్మ, ఏపీఎం శ్రీనివాస్, కర్ణ ప్రసాద్, బట్ట శ్రీను, సాదు రాఘవ, జిడుగు మస్తాన్, అందే కృష్ణ, ఏఓ ఐ. కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.


ఆర్‌బీకే భవనం ప్రారంభించి సిబ్బందితో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వెంకటేష్

గ్రామ స్వరాజ్యంతో అందరికీ ఆనందం


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందిస్తున్న కరణం వెంకటేష్

చీరాల: గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం రాత్రి చీరాల పట్టణంలోని 7వ వార్డులోని శృంగారపేట సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీకి అండగా నిలిచి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చూసేందుకు పనిచేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ యాతం జ్యోతిసునీల్, గవిని శ్రీనివాస్, బాబ్జి, రమణారెడ్డి, మల్లెల లలిత, మించాల సాంబశివరావు, పి.సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి జగదీష్, వార్డు నాయకులు యాతం మేరిబాబు, జోహానమ్మ, సంగీతరావు, సుబ్బారావు, ఇజ్రాయేల్ పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక వికాసం


పమిడిపాడులో సెలక్షన్‌లో ఎంఈవో, వ్యాయామ ఉపాధ్యాయులు


అద్దంకి: పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈవో సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు గురవయ్య


వాలీబాల్ పోటీల్లో తలబడుతున్న కోణిదెన, ఉప్పమాగులూరు జట్లు

కుంకలమర్రు (కారంచేడు): ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రతి విద్యార్థి శారీరక, మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయని ఎంఈఓ-2 మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం కుంకలమర్రు ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని యర్రంరవారిపాలెం, కుంకలమర్రు, స్వర్ణ, కొడవలివారిపాలెం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీడీలు బి. రమాదేవి, ప్రసాద్, శ్రీనివాసరావు, సీహెచ్ వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో సత్తా చాటాలి

అద్దంకి: మండల స్థాయి పోటీలకు ఎంపికై జిల్లా స్థాయికి చేరుకున్న వారు జిల్లా స్థాయిలో సత్తా చాటాలని మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ అన్నారు. స్థానిక కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం క్రీడలు జరిగాయి. ఆర్గనైజింగ్ సెక్రటరీ విష్ణుప్రసాద్, టోర్నమెంట్ కోఆర్డినేటర్ జే సుబ్బారావు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్‌సీహెచ్ గురవయ్య మాట్లాడుతూ ఐదు మండలాల్లో ఎంపికైన వారు శుక్రవారం ఉదయం 9గంటలకు జెడ్పీహెచ్‌ఎస్ కాకానిపాలెంలో రిపోర్టు చేయాలని తెలిపారు.

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రవేటు హైస్కూల్స్ విద్యార్థులకు 12 నుంచి నిర్వహించిన స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ బుధవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో పున్నయ్య మాట్లాడుతూ మండల స్థాయిలో టీమ్‌లను సెలక్ట్ చేయడం సెలక్టయిన వారు అద్దంకి నియోజకవర్గం స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బల్లికురవ: ఉప్పుమాగులూరు ఉన్నత పాఠశాల పీఎంసీ చైర్మన్ కె. పద్మావతి బుధవారం మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ బొప్పూడి శ్రీనివాసరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఇస్మాయిల్, మురళి, నాగార్జున, సిద్దు, అరుణ, స్వర్ణలత, విజయలక్ష్మి, వనజ పాల్గొన్నారు.

చినగంజాం: మ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనేజేషన్ కార్యదర్శి చెరుకూరి పుల్లయ్య చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఆమంచి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పోలకం రామచంద్రరావు, మండల విద్యాశాఖాధికారి అజయ్ బాబు, హెచ్‌ఎం డి. రత్నకుమారి, పీడీ జి. అంకమ్మ, కృష్ణారావు పాల్గొన్నారు.


చినగంజాం: క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న పుల్లయ్య, హెచ్‌ఎం రత్నకుమారి


కుంకలమర్రులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వర్లు

యద్దనపూడి: మండలంలోని గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 15, 16 తేదీల్లో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యవతి, పీడీ చుండి రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ ఎయిడెడ్, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

పోషకాలు ఉండే ఆహారం తీసుకోండి


దగ్గుబాడులో మాట్లాడుతున్న సీడీపీఓ ఝాన్సీ


చీరాల: గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

దగ్గుబాడు (కారంచేడు): గర్భిణులు, బాలింతలు.. తక్కువ ఖర్చుతో, ఎక్కువగా పోషకాలుండే ఆహార నియమాలను తెలుసుకోవాలని సీడీపీఓ తిరుమలశెట్టి ఝాన్సీ అన్నారు. బుధవారం దగ్గుబాడులో ఏర్పాటు చేసిన «పోషణ్ పక్వాడా» కార్యక్రమంలో భాగంగ అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రుపాలు తాగించాలన్నారు. సూపర్‌వైజర్ కె. సునీత, కార్యకర్తలతో పాటు, మహిళా పోలీస్‌లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

చీరాల టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణులు, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి అన్నారు. బుధవారం పౌష్టికాహార మాసోత్సవాన్ని పురస్కరించుకుని తోటవారిపాలెం, గవినివారిపాలెం, పిట్టువారిపాలెం కేంద్రాల్లో వైఎస్సార్ పోషణ కిట్లు పంపిణీ చేశారు.

18 ఏళ్లు నిండిన వారికే ఓటు హక్కు

చీరాల టౌన్: మండలంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్నామని చీరాల ఆర్డీవో, ఎన్నికల అధికారి పి.సరోజిని సూచించారు. బుధవారం చీరాల తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు రివిజన్‌పై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. చీరాల నియోజకవర్గం (106)లో ఓటరు రివిజన్‌లో భాగంగా ఓటు నమోదు, మార్పులు, మృతి చెందిన వారి ఓట్లు తొలగింపు, ఓటరు సర్వే బూత్ లెవల్ అధికారులతో నిష్పక్షపాతంగానే చేస్తున్నామన్నారు. ఎవరి ఓట్లు తొలగించడం లేదని, అనర్హులకు ఓటు హక్కు కల్పించడం లేదన్నారు. అభ్యంతరాలుంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు బిచ్చగాళ్లు, అనాథాశ్రమాల్లో ఉండే వారికి.. అనుకూలమైన ప్రాంతంలో ఓటు హక్కు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తహసీల్దార్లు ప్రభాకరరావు, అశోక్‌వర్ధన్, డీటీలు సురేష్, ఆదినారాయణ, పలు రాజకీయ పార్టీల నాయకులున్నారు.


చీరాల: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సరోజిని

సమస్యల పరిష్కారమే ధ్యేయం


నియామక పత్రాలు అందుకున్న వలంటీర్లు


కూరగాయల మార్కెట్‌లో మాట్లాడుతున్న కరణం వెంకటేష్

చీరాల: పట్టణ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించారు. నెహ్రూ కూరగాయల మార్కెట్‌ను సందర్శించి వ్యాపారస్తులతో మాట్లాడారు. వాకర్స్‌తో కలిసి టీ తాగి మాట్లాడారు. బస్సులో ప్రయాణికులతో మాట్లాడి సదుపాయాలపై మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్రు బాబ్జి, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కంపా అరుణ్, పార్టీ నాయకులు కోడూరి ప్రసాద్‌రెడ్డి, చిలుకోటి శ్రీనివాసరావు, మామిడాల సుబ్బారావు, వాసిమళ్ళ శ్రీను, వాసు తదితరులున్నారు.

వలంటీర్లకు నియామకపత్రాలు అందజేత

చీరాల: పట్టణ పరిధిలో 11 వలంటీర్లకు బుధవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో నియామక పత్రాలను అందించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, కొండ్రు బాబ్జి, కౌన్సిలర్లు గోలి స్వాతి, మల్లెల లలిత, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, తోకల అనిల్, గోలి జగదీష్, షేక్ కబీర్, షేక్ సుభాని, సి.హెచ్.శ్రీను, మామిడాల సుబ్బారావు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

చీరాల అర్బన్: పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా తీసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.రామానాయుడు అన్నారు. బుధవారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. పర్యావరణ కాలుష్య సమస్యలకు కారణమైన ప్లాస్టిక్ వస్తువులు, క్యారీ బ్యాగులు, రసాయనాలు విచ్చలవిడిగా వినియోగించడం వలన పర్యావరణ కాలుష్య సమస్యలు ఏర్పడుతున్నాయన్నారు. మానవత సంస్థ అధ్యక్షుడు ఎ.నాగవీరభద్రాచారి, కో చైర్మన్ కె.ఏకాంబరేశ్వరబాబు, బత్తుల బ్రహ్మారెడ్డి, గాదె హరిహరరావు, యస్.యల్లమందారెడ్డి, గుత్తి శివకుమార్. ఎంవీ రామారావు, మునీరుల్లా ఖాన్, శీలం రవికుమార్, కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు, డి.పాపయ్య పాల్గొన్నారు.


జూట్ బ్యాగులు అందిస్తున్న దృశ్యం

ఎస్‌బీఐతో లబ్ధిదారులకు మేలు

అద్దంకి రూరల్: పండగలను దృష్టిలో ఉంచుకుని ఎస్‌బీఐ ఖాతాదారులకు లబ్ధి అందిస్తున్నట్లు ఎస్‌బీఐ అద్దంకి శాఖ చీఫ్ మేనేజర్ జె. దివాకర్ బుధవారం తెలిపారు. ఈనెల 12 నుంచి ఎస్‌బీఐలో జరిగే అన్ని రకాల కారు, పెన్షన్, పర్సనల్ రుణాలకు ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు, ఇంటి రుణాలకు 50 శాతం మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం 9908524896 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆర్టీసీ డిపోలో సంబరాలు

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థలో అతి పెద్ద యూనియన్‌గా ఎన్‌ఎంయూకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి గుర్తింపు అందించిన నేపథ్యంలో బుధవారం యూనియన్ నాయకులు ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాణసంచా కాల్చి సంబరాలను నిర్వహించారు. యూనియన్ డిపో అధ్యక్షులు రవిబాబు, కార్యదర్శి దయాబాబు, జాయింట్ సెక్రటరీ అనిల్, సీసీఎస్ డెలిగేట్ డి.ప్రవీణ్, గ్యారేజి కార్యదర్శి మల్లి, గ్యారేజి అధ్యక్షుడు శ్యాంబాబు, జిల్లా నాయకులు ఎం.శ్రీనివాసరావు, కె.సి రాజు, వర్ధిని, సృజన తదితరులు పాల్గొన్నారు. అలానే ఆర్టీసీలో ఎంప్లాయిస్ యూనియన్‌కు గుర్తింపు ఇచ్చి ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కార్యాలయం వద్ద వేడుకలను నిర్వహించారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు.

ముస్లిం మహిళల ప్రార్థనలు

పర్చూరు (చినగంజాం): రోగాలు పోయి అందరూ ఆరోగ్యంగా ఉండాలని ముస్లిం మహిళలు బుధవారం ప్రార్థనలు నిర్వహించారు. తేరాతేజీ చివరి నెలలో చివరి బుధవారానికి ఒక ప్రత్యేకత ఉందని మత పెద్ద షేక్ ఆషాబీ తెలిపారు. అనంతరం అందరికీ ఫలహారాన్ని పంచి పెట్టారు.


ఉప్పుటూరులో ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం మహిళలు